ChimataMusic.com

# వేదంలా ఘోషించే గోదావరి..

**చిత్రం : ఆంధ్రకేసరి (1984)**

**పాడినవారు: S P బాలు**

**గీతరచయిత: ఆరుద్ర**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

వేదంలా ఘోషించే గోదావరి..

అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి..

వేదంలా ఘోషించే గోదావరి..

అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి!!

శతాబ్దాల చరితగల సుందరనగరం..

శతాబ్దాల చరితగల సుందరనగరం

గత వైభవదీప్తులతో కమ్మని కావ్యం..

వేదంలా ఘోషించే గోదావరి..

అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి.!!

**చరణం 1:**

రాజరాజనరేంద్రుడు కాకతీయులు..

తేజమున్న మేటిదొరలు రెడ్డిరాజులు..

గజపతులు నరపతులు ఏలిన ఊరు..

ఆ కథలన్ని నినదించె గౌతమిహోరూ..

వేదంలా ఘోషించే గోదావరి..

అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి..

**శ్లోకం:**

శ్రీవాణీ గిరిజాశ్చిదాయదధతో.. వక్షో ముఖాంగేషు

ఏలోకానాం స్థితిమావహంత్యవిహితాం.. స్త్రీపుంస యోగోద్భవాం..

తే వేదత్రయమూర్తాయ.. స్త్రిపురుషాత్సంపూజితా వస్సురైర్భూయాసుః

పుషోత్తమాంబుజ భవ శ్రీ కంధరా శ్రేయసే!!

**చరణం 2:**

ఆదికవిత నన్నయ్య వ్రాసెనిచ్చటా..

శ్రీనాథ కవినివాసమూ పెద్దముచ్చట

ఆదికవిత నన్నయ్య వ్రాసెనిచ్చటా..

శ్రీనాథ కవినివాసమూ పెద్దముచ్చట!!

కవిసార్వభౌములకిది ఆలవాలము..

కవిసార్వభౌములకిది ఆలవాలము..

నవకవితలు వికసించె నందనవనమూ!!

వేదంలా ఘోషించే గోదావరి..

అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి!!

**చరణం 3:**

దిట్టమైన శిల్పాల దేవళాలు..

కట్టుకథల చిత్రాంగి కనకమేడలు..

దిట్టమైన శిల్పాల దేవళాలు..
కట్టుకథల చిత్రాంగి కనకమేడలు!!

కొట్టుకొని పోయె కొన్ని కోటిలింగాలూ..
వీరేశలింగమొకడు మిగిలెను చాలూ!!

వేదంలా ఘోషించే గోదావరి..
అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి..
శతాబ్దాల చరితగల సుందరనగరం..
గత వైభవదీప్తులతో కమ్మని కావ్యం!!

వేదంలా ఘోషించే గోదావరి..
అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి!!

వేదంలా ఘోషించే గోదావరి..
అమరధామంలా శోభిల్లే రాజమహేంద్రి!!